క్లుప్తంగా

రికార్డుల పరిశీలన


రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్

మనుబోలు: స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని బుధవారం డిప్యూటీ కలెక్టర్ హసీఫా ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ చుక్కల భూములు, ఇనాం , అసైన్‌మెంట్ భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. 22ఏ నిషేధిత భూములపై విచారణ చేసి హక్కులు కల్పిస్తామని తెలిపారు. మండలంలోని 15 రెవెన్యూ గ్రామాల్లో 1878 సర్వే నంబర్లలో 2415.85 ఫ్రీ హోల్డ్ భూములున్నట్లుగా గుర్తించామన్నారు. గత సంవత్సరం ఈ జాబితాను ప్రభుత్వం పరిశీలించిందన్నారు. మరోమారు వెరిఫికేషన్ చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బయ్య, డీటీ బషీర్, వీఆర్వోలు శ్రీనివాసులు, భగవాన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు


అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

కొడవలూరు: కొడవలూరు రైల్వే గేట్ కాలనీలో స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది దోమల నివారణపై బుధవారం ఇంటింటా సర్వే చేశారు. దోమల ఉత్పత్తికి అవకాశాలున్నాయా? ఉంటే ఎలా నివారించుకోవాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఏ షఫీ ఉద్దీన్, ఏఎన్‌ఎం శేషుబాయి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పర్యటన


మాట్లాడుతున్న సోమిరెడ్డి

వెంకటాచలం: ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎగువమిట్ట గ్రామంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బుధవారం రాత్రి పర్యటించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు చాలా సంతృప్తిగా ఉన్నారని తెలియజేశారు. పేదల ఇంటి అవసరాల కోసం గ్రామాల్లో మట్టిని తరలిస్తుంటే వైఎస్సార్‌సీపీ నాయకులు రాద్ధాంతం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.


కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత



నెల్లూరు(క్రైమ్): రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబానికి సహచరులు ఆర్థిక చేయూతనందించారు. మూడో మైలుకు చెందిన కృష్ణ 2009 బ్యాచ్ కానిస్టేబుల్. ఇందుకూరుపేటలో పనిచేస్తూ గత నెల్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ క్రమంలో ఆయన కుటుంబానికి తమ వంతు చేయూతనందించేందుకు గానూ సహచర కానిస్టేబుళ్లు ముందుకొచ్చారు. రూ.1.77 లక్షలను సేకరించి కృష్ణ తల్లిదండ్రులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు మస్తాన్, అరుణ్, సంతోష్, సురేష్, శివ, అల్లాబక్షు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పెన్నా తీరంలో ఆక్రమణల పర్వం

- పోరంబోకు భూముల్లో పంటల సాగు
- పశువుల మేతకు తీవ్ర ఇబ్బందులు
- అధికారులకు చెప్పినా ఫలితం శూన్యం


గేదెలను తోలుకెళ్తున్న పాడి రైతు

పొదలకూరు: చుట్టూ పచ్చని పైర్లు.. ఆహ్లాదకరమైన పల్లె వాతావరణం.. పక్కనే పెన్నా పరీవాహక ప్రాంతం.. ఇలాంటి పరిస్థితుల్లోనూ మహ్మదాపురం గ్రామ పాడిరైతులు పశుసంపదను మేతకు పంపలేకపోతున్నారు. మూగజీవాలు మేసేందుకు ఎక్కడా ఖాళీ స్థలం లేకుండా పోయింది. ఉన్న పోరంబోకు భూములు, ఏటి పరీవాహక ప్రాంత భూములు ఆక్రమణల చెరలో ఉన్నాయి. ఫలితంగా మేత కోసం పశువులు అలమటిస్తున్నాయి. దీనిపై గ్రామ పెద్దలు రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులకు ఎన్ని పర్యాయాలు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోయింది. చాలా ఏళ్లుగా ఈ సమస్య పట్టిపీడిస్తున్నా ఎవరూ పట్టించుకోడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తిప్ప భూములు అన్యాక్రాంతం

గ్రామానికి సమీపంలో మేత పోరంబోకు కింద సర్వే నంబర్ 586లో 143.72 ఎకరాల తిప్ప (కొండ) ఉంది. పశువులను తరతరాలుగా అక్కడికే మేతకు తరలించేవారు. అయితే నెల్లూరు నగరానికి రూ.550 కోట్లతో సంగం బ్యారేజీ నుంచి తాగునీటిని సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను ఆ తిప్పపై నిర్మించారు. ఇందులో భాగంగా మెగా కంపెనీకి పబ్లిక్ హెల్త్ శాఖ ద్వారా రెవెన్యూ అధికారులు 15 ఎకరాలను కేటాయించారు. తాగునీటి పంపిణీ నిర్వహణ కోసం కేటాయించిన భూమితోపాటు మరి కొంత భూమిలో సామగ్రిని ఏర్పాటు చేసుకున్నారు. దీంతో తిప్పపైకి పశువులు వెళ్లలేకపోతున్నాయి. మిగిలిన భూమిలో చాకిరేవు గుంత, కొందరి ఇళ్లు 40 ఎకరాల్లో ఉండగా, మరో 20 ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయి. మిగిలింది పశువుల మేతకు పనికి రాకుండా ఉంది.

ఆక్రమించి..

ఏటి అవలి వైపున ఉత్తర భాగంలో ఉన్న 573 ఎకరాల్లో 400 ఎకరాలను సంగం మండలం పడమటికంభ్రిక, వెంగారెడ్డిపల్లి, సిద్ధీపురం, పల్లిపాళెం గ్రామస్తులు కొందరు ఆక్రమించారు. ఇందులో వేరుశనగ పంట సాగు చేస్తుండడంతో పశువులు మేతకు వెళ్తే తోలేస్తున్నారు. తరచూ మహ్మదాపురం గ్రామస్తులతో గొడవలకు దిగుతున్నారు. దీంతో పశువుల మేతకు గ్రామ పాడిరైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దశాబ్దాలుగా మేతకు తోలుకుని వెళ్లి సాయంత్రం ఏటిలో పశువులకు నీరు తాగించి ఇంటికి తోలుకొచ్చేవారు. ఆ పరిస్థితులు ప్రస్తుతం లేకుండా పోయాయని వాపోతున్నారు. పరీవాహక భూముల ఆక్రమణలపై గ్రామస్తులు జలవనరుల శాఖ ఈఈకు గతంలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆయన పొదలకూరు రెవెన్యూ అధికారులను సర్వే చేయించాల్సిందిగా లేఖ రాశారు.

భూముల ఆక్రమణ



గ్రామానికి ఉన్న మేత పోరంబోకు భూములు ఆక్రమణలకు గురి కావడంతో పశువుల మేతకు ఇబ్బందిగా మారింది. అధికారులు మా గోడును పట్టించుకోవడం లేదు. వందల సంఖ్యలో ఉన్న పాడి పశువులను మేతకు పంపాలంటే ఇబ్బందిగా మారింది. గ్రామం చుట్టూ వరి పొలాలు ఉన్నందున పశువులను కట్టడి చేయలేకపోతున్నాం.

– కరిపరెడ్డి కృష్ణారెడ్డి, రైతు, ఉప సర్పంచ్, మహ్మదాపురం


మహ్మదాపురం తిప్ప


ఆక్రమణలకు గురైన పొలాల్లో సాగు చేస్తున్న పంటలు (ఫైల్)

కాకాణికి అభినందనల వెల్లువ


కాకాణితో పొదలకూరు నాయకులు, కార్యకర్తలు

వెంకటాచలం: ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా నియమితులైన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కలిసేందుకు బుధవారం వెంకటాచలం మండలం నుంచి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు నెల్లూరుకు భారీగా తరలివెళ్లారు. మండల వైస్ ఎంపీపీ కనుపూరు కోదండ రామిరెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య, మండల కన్వీనర్ కొణిదెన మోహన్‌నాయుడు, విజయభాస్కర్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యులు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి తదితరులు గోవర్ధన్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. పూడిపర్తి గ్రామ ఉప సర్పంచ్ వెడిచర్ల సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు డక్కిలి రమణయ్య, నాగేంద్ర, అజ్జం శ్రీనివాసులు, తిరుమలమ్మపాళెం మాజీ సర్పంచ్ ముంగర శ్రీనివాసులు, గుడ్లూరువారిపాళెం మాజీ ఎంపీటీసీ నడవల నాగరాజా తదితరులు కాకాణిని కలిసిన వారిలో ఉన్నారు.

- **పొదలకూరు:** కాకాణి గోవర్ధన్‌రెడ్డిని బుధవారం పొదలకూరు పట్టణానికి చెందిన పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, ఎంపీటీసీలు జి.లక్ష్మీకల్యాణి, జి.శ్రీనివాసులు, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, శివారెడ్డి, వార్డుసభ్యులు ఎస్కే అంజాద్, కండే వాసు, హరి, భాస్కర్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.


గోవర్ధన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రమణయ్య, నాయకులు

- **మనుబోలు:** వైఎస్సార్‌సీపీ నాయకుడు బొమ్మిరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఇటీవల మృతిచెందారు. బుధవారం మనుబోలులో ఉత్తరక్రియలు జరిగాయి. ఇందులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. శ్రీనివాసులురెడ్డి కుమారులు వెంకటరమణారెడ్డి, రామసుబ్బారెడ్డి, సోదరుడు శంకర్‌రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బొమిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, నాయకులు బొమ్మిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, బత్తిన పట్టాభిరెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం


కొడవలూరు: పోస్టర్లు ప్రదర్శిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు


ముత్తుకూరు: మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారిణి ప్రేమలత

కొడవలూరు: 'ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు. అందువల్ల దీనికి రైతులు ప్రాధాన్యమివ్వాలి' అని వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఓబయ్య సూచించారు. మండలంలోని నార్తురాజుపాళెంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. అధిక దిగుబడులు సాధించాలంటే శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వినియోగించాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఆర్ఎస్ శాస్త్రవేత్త పరమశివ, ఏఓ సీహెచ్ఎస్ లక్ష్మి, ఏఈఓ ఎ.అనూష, వీఏఏ డి.శివజ్ఞాన, రైతులు పాల్గొన్నారు.

➡ **పొదలకూరు:** మండలంలోని మహ్మదాపురం, తాటిపర్తి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయాధికారి ఎ.వాసు, ఉద్యానాధికారి ఈ.ఆనంద్, ఏఆర్ఎస్ శాస్త్రవేత్త హసీనా, పశువైద్యాధికారి మురళీకృష్ణారెడ్డి, పట్టు పరిశ్రమ టీఏ మస్తానయ్య క్షేత్ర సందర్శన చేసి రైతులతో మాట్లాడారు. ఏఈఓ ఏడుకొండలు నాయక్, వీఏఏ భారతి, వీహెచ్ఏ వేణు పాల్గొన్నారు.

➡ **ముత్తుకూరు:** మండలంలోని ముసునూరువారిపాళెం, నేలటూరు గ్రామాల్లో బుధవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ప్రేమలత పాల్గొని రైతులకు సూచనలిచ్చారు. మండల వ్యవసాయాధికారి జోత్స్నారాణి, సర్పంచ్ మునుకూరు జనార్దనరెడ్డి, ఉప సర్పంచ్ చీకిరి కమల పాల్గొన్నారు.


పొదలకూరు: క్షేత్ర సందర్శనలో వ్యవసాయాధికారులు

➡ **విడవలూరు:** మండలంలోని పార్లపల్లి, అలగానిపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు డి.సుజాత, పి.వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

➡ **ఇందుకూరుపేట/కోవూరు:** వరి సాగులో విత్తన శుద్ధి తప్పనిసరిగా పాటించాలని వ్యవసాయ శాఖ అధికారులు రఘునాథరెడ్డి, ఇందిరావతిలు సూచించారు. కొత్తూరు, కొత్తూరు చింతోపు, ఇనమడుగు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలను నిర్వహించారు.


కోవూరులో..


విడవలూరు: మాట్లాడుతున్న సుజాత

స్వయం ఉపాధిపై మహిళలకు శిక్షణ

ముత్తుకూరు: అదానీ ఫౌండేషన్ సీఎస్సార్ కార్యక్రమంలో భాగంగా స్వయం ఉపాధిపై మహిళలకు శిక్షణను బుధవారం కృష్ణపట్నం గ్రామంలో ప్రారంభించారు. కృష్ణపట్నం ఫార్మర్స్ – ప్రొడ్యూసర్స్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు మామిడి, ఇతర పచ్చళ్ల తయారీపై శిక్షణను మొదలుపెట్టారు. పోర్టు ప్రభావిత గ్రామాల మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఫౌండేషన్ ప్రతినిధులు వెల్లడించారు.


పచ్చళ్ల తయారీపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

రామన్నపాళెంలో గ్రామసభ

కొడవలూరు: మండలంలోని రామన్నపాళెంలో బుధవారం జరిగింది. ఇందులో ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి చేయాల్సిన పర్యాటక ప్రాంతాలు, ఆలయాలు, వ్యవసాయంలో తక్కువ ఖర్చుతోనే అధిక దిగుబడులకు తీసుకోవాల్సిన చర్యలు తదితర విషయాలపై అభిప్రాయాలను తెలపాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ ప్రవీణ్, మహిళా పోలీస్ ప్రభావతి, ఇంజినీరింగ్ సహాయకురాలు గౌరి, ఏఎన్ఎం శ్రావణి, వీపీఏ నిహారిక, వీఆర్వో సుబ్రహ్మణ్యం, ఏహెచ్ఏ హరి, నాయకులు డేగా దయాకర్‌రెడ్డి, కాకి శ్రీనివాసులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీఓ

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

మనుబోలు: ఎటువంటి అంతరాయం లేకుండా వ్యవసాయానికి విద్యుత్‌ను సరఫరా చేస్తామని ట్రాన్స్‌కో ఏఈ అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రోజుకు ఏడు గంటలపాటు నాణ్యమైన విద్యుత్‌ను అందజేస్తామన్నారు. అలాగే గృహావసరాలకు కూడా కోతల్లేకుండా సరఫరా చేస్తామని తెలిపారు. వినియోగదారులు విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపు చేయాలని కోరారు. ఆయన వెంట సబ్ ఇంజినీర్ నాగార్జున ఉన్నారు.


మాట్లాడుతున్న ఏఈ అనిల్‌కుమార్

జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికలు

ముత్తుకూరు: పొదలకూరులో జరిగిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో ముత్తుకూరు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులురెడ్డి, పీడీ శేషయ్యలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీలో పి.కావ్య, లవకుమార్, బ్యాడ్మింటన్‌లో చిదంబరం, వరణ్‌తేజ్, యోగాలో జోసెఫ్, 600 మీటర్ల పరుగు పందెంలో పి.చిందంబరం, ఖోఖోలో నాగమౌనిక, వాలీబాల్‌లో రామ్‌చరణ్, లాంగ్ జంప్‌లో నాగమౌనిక ఎంపికైనట్లు వెల్లడించారు.

విద్యార్థులకు అవగాహన

విడవలూరు: స్థానిక పీఆర్ఆర్ – వీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెల్లూరు టాలెంట్ బ్రిడ్జి అకాడమీ వారు బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ శిరీషా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎథికల్ హ్యాకింగ్ తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో కన్వీనర్ బి.విద్యుల్లత తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

పొదలకూరు: పట్టణంలోని ఎమ్మార్వో కాలనీలో బుధవారం మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై ఎస్కే హనీఫ్ కథనం మేరకు.. కాలనీకి అవ్వారి శ్రీనివాసులు కొంతకాలంగా అక్రమంగా మద్యం అమ్ముతున్నాడు. పోలీసులకు సమాచారం అందడంతో దాడులు నిర్వహించి అతడి వద్ద నుంచి 28 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేశారు.

217 మందికి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

కొడవలూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం 217 మందికి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. ఆఖరిరోజు తలమంచి, దామేగుంట, పద్మనాభసత్రం, వెంకన్నపురం, యల్లాయపాళేనికి చెందిన వారికి పరీక్షలు చేయడం జరిగిందని కొడవలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో కేన్సర్ వైద్య నిపుణురాలు చైతన్య, సీహెచ్ఓ టి.సోమశేఖర్, హెచ్ఎస్ వి.రామ్మోహన్, హెచ్ఏలు వెంకట్రావు, సుధాకర్ పాల్గొన్నారు.

డీసీఓ కార్యాలయంలో సమీక్ష

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జిల్లాలోని చేనేత సహకార సంఘ పాలకవర్గ సభ్యుల వివరాలు, వారి పేర్లతో ఓటర్ల జాబితాను రూపొందించాలని డీసీఓ గుర్రప్ప ఆదేశించారు. నగరంలోని డీసీఓ కార్యాలయంలో సహకార, చేనేత, జౌళి శాఖల అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత సంఘాల ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని సూచించారు. సమావేశంలో చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకుడు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

పొదలకూరు: స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డివిజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పీఎల్ దయాకర్ హెచ్చరించారు. డీఎంహెచ్ఓ పెంచలయ్య ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉన్న స్కానింగ్ సెంటర్లను దయాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సెంటర్ నిర్వాహకులు ఫారం ఎఫ్ సమర్పించాల్సిందిగా సూచించారు. రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా మాస్ మీడియా అధికారి కనకరత్నం, ఆరోగ్య విస్తరణాధికారి కాంతయ్య తదితరులున్నారు.


స్కానింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న దయాకర్

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

పొదలకూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ సర్పంచ్‌లు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కె.సుబ్బరాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరుగుతున్నట్లు తెలుస్తోందని, సర్పంచ్‌లు పర్యవేక్షించాల్సిందిగా సూచించారు. ఎంపీడీఓ టి.నగేష్‌కుమారి మాట్లాడుతూ మంచినీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లను వేయించాల్సిందిగా తెలిపారు. సమావేశంలో హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ ఏఈలు శివమోహన్, కసనానాయక్, శ్రీకాంత్ మాట్లాడారు. మండలంలో మంచినీటి ఇబ్బందులు ఎక్కడా లేవని, కండలేరు సీపీడబ్ల్యూ స్కీమ్ నుంచి ప్రస్తుతం పొదలకూరుకు నీరు రావడం లేదని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వివరించారు. సమావేశంలో జెడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, ఎంపీటీసీలు రావుల దశరథరామయ్యగౌడ్, కేతు రామిరెడ్డి, జి.శ్రీనివాసులు, జి.లక్ష్మీకల్యాణి, సీహెచ్ విజయలక్ష్మి, సర్పంచ్‌లు, సెక్రటరీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార మాసోత్సవాలు

వెంకటాచలం: మండలంలోని తిక్కవరప్పాడు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ విజయలక్ష్మి మాట్లాడారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. పౌష్టికాహారం తీసుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ, అంగన్‌వాడీ కార్యకర్తలు జె.పద్మావతి, జి.ఉష, సీహెచ్ అరుణ, పీవీ రమణమ్మ, డి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

➡ **మనుబోలు:** పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని ఎల్ఎస్‌పురం గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణులు, బాలింతలకు సీడీపీఓ విజయలక్ష్మి అవగాహన కల్పించారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను క్రమం తప్పకుండా వేయించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రేవతి, గౌరి, విజయమ్మ, మహాలక్ష్మి, కృష్ణవేణి, ఏఎన్ఎం జయరామమ్మ తదితరులు పాల్గొన్నారు.


వెంకటాచలంలో సీమంతాలు జరిపిస్తున్న సీడీపీఓ

➡ **పొదలకూరు:** పట్టణంలోని టైలర్స్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహారం మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతిలక్ష్మి మాట్లాడారు. అనంతరం గర్భిణులకు సీమంతాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణమ్మ, ఎంఎస్‌కే విజయలక్ష్మి, ఆశావర్కర్ చైతన్య, అంగన్‌వాడీ టీచర్లు వెంకటకుమారి, అమరావతి, రత్నమ్మ, మణెమ్మ, రమణమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

➡ **కొడవలూరు:** మండలంలోని కొత్తవంగల్లు మజరా చీకిరేణిగుంటలో పోషక విలువలున్న ఆహారంపై గర్భిణులు, బాలింతలకు బుధవారం అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.పద్మావతి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వై.జానకిరామయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


కొడవలూరులో..


మనుబోలు మండలంలో..


పొదలకూరులో..